ఎడిటర్ : దత్తం నారురాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, శనివారం 13 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :9 పేజీలు 8వెల/5 రూ

## కాంగ్రెస్‌కు 57.32% సీట్లు

**తొలిదశ పంచాయతీ ఎన్నికల్లో 30 జిల్లాల్లో మెజారిటీ స్థానాలు**

**భారాసకు 27.6 శాతం సీట్లు**

**4.5 శాతం స్థానాల్లో భాజపా గెలుపు**



హైదరాబాద్, డిసెంబర్,12 తరంగాలు: మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ పార్టీ మద్దతుదా రులు 2,425 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 4,230 స్థానాలకుగాను ఆ పార్టీ 57.32 శాతం గ్రామ పంచాయతీలను

వివరాలు 2లో..

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-



# విషాద యాత్ర

- మారేడుమిల్లి ఘాట్‌లో లోయలో పడ్డ ప్రైవేటు బస్సు
- తొమ్మిది మంది దుర్మరణం
- తీర్థయాత్రలు చేస్తుండగా ఘటన

రాష్ట్రపతి, ప్రధాని, సీఎం సహా పలువురు దిగ్భ్రాంతి

2లో..





## మెస్సీ మేనియా

# ఫుట్‌బాల్ దిగ్గజం

### సీఎం రేవంత్‌తో మ్యాచ్

### హాజరుకానున్న రాహుల్‌గాంధీ, పలువురు ప్రముఖులు

### అర్జెంటీనా స్టార్‌ను చూసేందుకు ఉవ్విళ్లూరుతున్న ఫ్యాన్స్

హైదరాబాద్, డిసెంబర్,12 తరంగాలు: ప్రస్తుతం భారత్ మెస్సీ ఫీవర్‌తో ఊగిపోతోంది. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వస్తున్నాడు. శనివారం నుంచి నాలుగు ప్రధాన నగరాల్లో సందడి చేయబోతున్నాడు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కోల్‌కతాలో గడపనున్న ఈ సాకర్ సూపర్ స్టార్ సాయంత్రం హైదరాబ ాద్‌కు రానున్నాడు. ఎయిర్‌పోర్టు నుంచి గ్రీన్ ఛానల్ మార్గం ద్వారా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరవుతాడురూ.10 లక్షలు చెల్లించిన అభిమానులతో ఫొటోలు దిగి ఆటోగ్రాఫ్ ఇవ్వనున్నాడు. అనంతరం ఉప్పల్ స్టేడియానికి రానున్న మెస్సీ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ క్లీనిక్‌లో పాల్గొని వారికి ఆటలో మెళకువలు నేర్పిస్తాడు. తర్వాత సీఎం రేవంత్ రెడ్డి టీమ్‌తో ఫ్రెండ్లీ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడనున్నాడు. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మెస్సీ మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు వస్తున్నారుమెస్సీతో పాటు మరో ఇద్ద రు స్టార్ ప్లేయర్స్ రోడ్రిగో, లూయిస్ సురేజ్ కూడా ఈ మ్యాచ్‌లో పాల్గొంటారు. అనంతరంగెలిచిన టీమ్‌కు మెస్సీ, సీఎం రేవంత్ కలిసి గోట్ ట్రోఫీని అందజేస్తారు. ఇదిలా ఉంటే మెస్సీ ఈవెంట్‌కు

వివరాలు 2లో..



### ప్రభుత్వంపై వ్యతిరేకతకు

## పంచాయతీ ఎన్నికలే నిదర్శనం

రానున్న రోజుల్లో కాంగ్రెస్ పాతాళానికే

రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3లో..

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

# ఆ సుప్రీం ఎవరు?

### సిట్ ఎదుట లొంగిపోయిన ఐపీఎస్ ప్రభాకర్‌రావు

వారంరోజుల పాటు కస్టడీ.. నేటి నుంచి మారథాన్ విచారణ

ఇంటి భోజనం, మందులకు అంగీకరించిన సుప్రీంకోర్టు

బయటపడనున్న సంచలన నిజాలు

హార్డ్ డిస్క్‌ల ధ్వంసం, సుప్రీం ఆదేశాలపైనే ప్రధానంగా ఫోకస్



హైదరాబాద్, డిసెంబర్,12 తరంగాలు: : తెలంగాణ రాజకీయ యవనికపై పెనుసంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం క్లుమైక్స్‌కు చేరుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, న్యాయమూర్తుల ఫోన్లను అక్ర మంగా ట్యాప్ చేశారన్న

వివరాలు 2లో..



### ఏదో ఒకరోజు సీఎం అవుతా..

## ఒక్కొక్కడి తాటతీస్తా!

వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ జాగ్రత్త

మాధవరం, ఏలేటితో హరీశ్‌రావే ఆరోపణలు చేయిస్తున్నారు

వారంలో క్షమాపణ చెప్పాలి.. లేదంటే కోర్టుకు ఈడుస్తా

కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు చెరువునే మింగేశారు

మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

2లో..

# విషాద యాత్ర

చింతూరు, మోతుగూడెం (అల్లూరి జిల్లా) : వారంతా కొద్ది రోజులుగా తీర్థయాత్రలు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లోని పలు ఆలయాలను దర్శించుకుని భద్రాచలం బయలుదేరారు. ఎప్పటిలాగే రోజంతా సందడిగా గడిపిన వారు రాత్రి అయ్యేసరికి నిద్రపోయారు. తెల్లవారుతుండగా ఊహించని కుదుపు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి %-% చింతూరు ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలో శుక్రవారం తెల్లవారుజాము మూడున్నర గంటలకు వారు ప్రయాణిస్తున్న శ్రీ విఘ్నేశ్వర ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి పెద్ద లోయలో తలకిందులుగా పడిపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. వారిలో నలుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. మిగతావారంతా గాయపడ్డారు. వారంతా చింతూరు, భద్రాచలంల్లోని ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని, సిఎం సహా పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసుల కథనం ప్రకారం%ౌ% ఈ నెల ఆరున చిత్తూరు నుంచి 35 మంది ప్రైవేటు ట్రావెల్ బస్సులో బయలుదేరారు. కోటప్పకొండ, అమరావతి, మంగళగిరి, విజయవాడ, ద్వారకా తిరుమల, భీమవరం, పాలకొల్లు, అంతర్వేది, కోటిపల్లి, పెనుగొండ, ద్రాక్షారం, అన్నవరం, అరసవల్లి, శ్రీకూర్మం, సింహాచలం, అరకులోయ ప్రాంతాలకు వెళ్లి వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. తిరిగి గురువారం సాయంత్రం ఐదు గంటలకు అరకులోయ నుంచి భద్రాచలంలోని రాములవారి దర్శనానికి వెళు ్తుండగా మారేడుమిల్లి ఘాట్‌లోని వనదుర్గ ఆలయ సమీపంలో బస్సు అదుపు తప్పి 30 అడుగుల లోయలో పడిపోయింది. అందరూ నిద్ర మత్తులో ఉండగానే ఈ హఠాత్పరిణామం చోటుచేసుకుంది. చుట్టూ చీకటి. ఏం జరిగిందో తెలుసుకునేలోపు విగతజీవులుగా తమవారు కనిపించారని క్షతగాత్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనా స్థలం దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ప్రమాద సమాచారం బయట ప్రపంచానికి చేరడానికి చాలా ఆలస్యం జరిగింది. ఫోన్ సిగల్స్ కూడా బాధితులకు అందని పరిస్థితి. గాయాలపాలైన వారు తమ వద్ద ఫోన్లతో అతికష్టమ్మీద సమాచారం తెలపడంతో చింతూరు మండల కేంద్రం నుంచి 108 వాహనం చాలా సేపటికి ఘటనా స్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ముందుగా చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను ఇక్కడికే తీసుకొచ్చారు.

**మృతుల వివరాలు**

ఈ ప్రమాదంలో శైలజా రాణి, శ్యామల, పి.సునంద, శివ శంకర్ రెడ్డి, ఎస్‌వి.నాగేశ్వరరావు, కె.కృష్ణ, శ్రీకళ, దొరబాబు, కృష్ణకుమారి మృతి చెందారు. వారిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఐదుగురు, తిరుపతి, తెనాలికి చెందిన వారు ఒక్కొక్కరు చొప్పున, బెంగళూరుకు చెందిన ఇద్దరు ఉన్నారు. క్షతగాత్రుల్లో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

**ప్రమాదానికి కారణమేంటి?**

వారం రోజులుగా అల్లూరి జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. పొగ మంచూ విపరీతంగా కురుస్తోంది. వేకువజామున ఎదురుగా ఉన్న పరిసరాలు, రోడ్డు సైతం కనిపించడం లేదు. ఇదే పరిస్థితి మారేడుమిల్లి ఘాట్‌లో శుక్రవారం నెలకొంది. పైగా డ్రైవర్‌కు అనుభవం లేకపోవడం బస్సును కంట్రోల్ చేయలేకపోయినట్టు తెలుస్తోంది.

**మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా**

బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ వారికి రూ.50 వేలు ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఘటనా స్థలాన్ని రాష్ట్ర మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, మడింపల్లి రాంప్రసాద్, రంపచోడవరం ఎంఎల్‌ఎ మిరియాల శిరీషాదేవి, రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి సందర్శించారు. చింతూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద బాధితులను కలెక్టర్ దినేష్ కుమార్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ ప్రమాదంపై ఒక కమిటీని వేసి సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

**బస్సు ప్రమాదంపై సిపిఎం దిగ్భ్రాంతి**

భద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించాలని ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే స్థానిక నాయకత్వానికి, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం తక్షణ సాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రమాదంలో గాయపడిన వారిని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్ తదితరులు పరామర్శించారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలి : సిపిఐ**

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని కోరారు.

**వైఎస్ జగన్ సంతాపం**

ప్రమాదంలో పలువురు మృతిచెందడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

## ఏదో ఒకరోజు సీఎం అవుతా.. ఒక్కొక్కడి తాటతీస్తా!

**హైదరాబాద్, 4 డిసెంబర్, తరంగాలు:**

తన జోలికి వస్తే బీఆర్ఎస్ నేత ల అవినీతి చిట్టా విప్పుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. నేను మంచిదాన్ని కాదు. కాళ్లు విరగ్గొ దతాను' అంటూ ఘాటుగా స్పందించారు. ఇకపై తాను సైలెంట్‌గా ఉండేది లేదని స్పష్టంచేశారు. ఇష్టానుసారంగా మాట్లాడితే తాట తీస్తానంటూ కవి త ఘాటుగా స్పందించారు. హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోందని విమర్శించారుగత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయన్నారు. దేవుడి దయతో తాను ఏదో ఒకరోజు ముఖ్యమంత్రి అవుతాన ని.. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తానని కవిత స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల కు వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారువెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా.. దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని సవాల్ విసిరారు. తనకు ఎవరితోనూ ఎలాంటి అవగాహన లేదు.. వ్యాపారాలు లేవని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన ఆరోపణలపై కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీశ్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. వా రికి నోటీసులు పంపుతానని, వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తానని హెచ్చ రించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన టీ న్యూస్ ఏమైనా సోషల్ మీడియా అనుకున్నారా? లేక శాటిలైట్ ఛానెల్ అనుకున్నారా? అని ఆ ఛానెల్ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరో పణలు చేస్తే.. చెక్ చేసుకోవాలా, లేదా? అంటూ ఆ మీడియాను నిలదీశారు.చెరువునే మింగేశారు..ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూ లావాదేవీలు ఉన్నాయని, శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారని, ఆయన ఎవరి బినామీనో చెప్పాలని ప్రశ్నించారు. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి అని, ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోందని ఆరోపించారు. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారని వెల్లడించారుప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్ అని, ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే అని ఆరోపించారు. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు ఆ తర్వాత 6 ఎకరాలకు ఎలా తగ్గిందని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా.. ఆ చెరువు సంగతి చూడాలని సూచించారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారని ఆరోపించారు.సీఎం అవుతా.. బీఆర్ఎస్‌పై విచారణ చేయిస్తా.పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబం ధం లేదని, ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యానని స్పష్టం చేశారు. తనతో పాటు తన భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని.. అసలు కథ ముం దుంది అంటూ హెచ్చరించారు. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్ళు చల్లబడలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలను అడ్డం పెట్టుకుని తాము దోచుకోలేదన్నారు. గత పదేళ్లలో ఎప్పుడైనా సాయం కోసం తన భర్త మీ వద్దకు వచ్చారా? అని బీఆర్ఎస్ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రూపాయి కూడా సంపాదించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడి.. వాటిని తనపై వేయాలను కోవడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారుతాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని.. అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని తప్పించుకుంటున్నారని.. 'లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత హెచ్చరించారుప్రజల సొమ్మును పందికొక్కుల్లా తిన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో తన భర్త అనిల్ పేరు ఎన్నడూ ఎవరూ వినపడలేదని అన్నారు. కానీ ఇప్పుడు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంటి అల్లుడిపై ఆరోపణలు చేయడానికి సిగ్గు ఉండాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో తాను కొట్లాడుతుంటే ఏసీ గదిలో ఉంటూ కేసీఆర్ చాటున ప్రజల సొమ్ము పందికొక్కులా తిన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుఅమరవీరుల కోసం బీఆర్ఎస్‌లో ఉండి కొట్లాడలేకపోయానని ప్రజలకు క్షమాపణలు చెప్పానని అన్నారు. తాను బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడంలేదని తనను కొడితే ఊరుకోనని అ న్నారు. తప్పులేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పిచ్చివాగుడు వాగితే ఊరుకునేది లేదన్నారు. తాను భయపడేది లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు తనను ఓడగొట్టి ఇం ట్లో కూర్చోబెట్టారని అన్నారు. ఎంపీ టికెట్ అడిగితే ఇవ్వలేదని, ఎమ్మెల్సీని చేసి పక్కన పెట్టారని అన్నారు. తనను ఎవరైనా కలిసేందుకు వచ్చినా వారిని బెదిరించేవారని వెల్లడించారు.

## కాంగ్రెస్‌కు 57.32% సీట్లు

మొదటి పేజీ తరువాయి

దక్కించుకుంది. భారత రాష్ట్ర సమితి (భారాస) బలపరిచిన అభ్యర్థులు 1,168 స్థానాలు(27.6%) గెలిచారు. భాజపా 189 (4.5%) స్థానాలలో విజయం సాధించింది. సీపీఎం 24(0.54%) సీట్లు, సీపీఐ 23(0.57%) స్థానాలను గెలుచుకుంది. స్వతంత్రులు 401 స్థానాలు (9.47%) పొందారు. ఎన్నికలు జరిగిన 4,230 గ్రామాల్లో ఓట్ల లెక్కింపు తుది ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. కాంగ్రెస్ నివేదికలో 60.69 శాతం... ఏకగ్రీవాలతో కలిపి తమ పార్టీ మద్దతుదారులు 60.69 శాతం స్థానాలను సాధించారని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం మొత్తం 2,567 పంచాయతీలను కైవసం చేసుకున్నట్లు ఆ పార్టీ తెలిపింది. సిద్దిపేట మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్ హవా నడిచింది. అత్యధికంగా ఆ పార్టీ నల్గొండ జిల్లాలో 211 సర్పంచి స్థానాలను గెలిచింది. వికారాబాద్ (179), ఖమ్మం (137), నిజామాబాద్ (134), మెదక్ (111) జిల్లాల్లోనూ ఆ పార్టీ వందకు పైగా స్థానాలను పొందింది. విపక్ష భారాస కంటే నిజామాబాద్ జిల్లాలో 119 సీట్లు, నల్గొండలో 112, వికారాబాద్‌లో 108, ఖమ్మంలో 99, జోగులాంబ గద్వాల జిల్లాలో 78 స్థానాలను అధికంగా గెలిచిందిభారాససిద్దిపేట జిల్లాలో ఆ పార్టీ 71 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్ (66) కంటే అయిదుస్థానాలు అధికంగా సాధించింది. మహబూబ్‌నగర్, జగిత్యాల, కుమురం భీం, వనపర్తి, హనుమకొండ, రంగారెడ్డి, సంగారెడ్డిలలోనూ పోటీనిచ్చింది. అన్నింటికంటే అతి తక్కువగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఆ పార్టీకి 8 స్థానాలు మాత్రమే దక్కాయి. ములుగు, నారాయణపేట జిల్లాల్లో పది చొప్పున, నిజామాబాద్‌లో 15 స్థానాలు మాత్రమే జిల్లాల్లో ఆ పార్టీ బోణియే కొట్టలేదు. జనగామ, వరంగల్ జిల్లాలో ఒక్కో స్థానం మాత్రమే పొందింది. పార్టీ ఎంపీ ఉన్న మహబూబ్‌నగర్ కామారెడ్డి జిల్లాలో 23 స్థానాలు గెలిచింది. స్థానాలలో విజయం సాధించింది. సీపీఎం, సీపీఐకి సీపీఎం ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 10 స్థానాలు గెలిచింది. భద్రాద్రిలో 9, నల్గొండలో 2, మహబూబ్‌నగర్, సూర్యాపేట, యాదాద్రిలలో ఒక్కొక్కటి దక్కించుకుంది. సీపీఐకి ఎక్కువగా భద్రాద్రి జిల్లాలో 8 స్థానాలు ఖమ్మంలో 5, నల్గొండలో 4, యాదాద్రిలో 2, నాగర్‌కర్నూల్, హనుమకొండ, వికారాబాద్, సంగారెడ్డిలలో ఒక్కొక్కటి చొప్పున గెలిచింది. స్వతంత్రుల ఉనికిరాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 31 మంది గెలిచారు. నిజామాబాద్‌లో 19, కరీంనగర్ 16, కుమురంభీం, సిద్దిపేటలలో 15 చొప్పున, కామారెడ్డి, నల్గొండ, నిర్మల్‌లలో 14 చొప్పున, భద్రాద్రిలో 13, సంగారెడ్డి, వికారాబాద్‌లలో పది చొప్పున విజయం సాధించారు. వనపర్తి జిల్లాలో ప్రధాన పార్టీలకే సీట్లన్నీ దక్కాయి.

## ఫుట్‌బాల్ దిగ్గజం

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. సా.4 గంటలకు హైదరాబాద్ రానున్న మెస్సీ దాదాపు ఐదు గంటల పాటు ఈ కార్యక్రమాలతో బిజీగా గడపనున్నాడు. రాత్రికి ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేసి ఆదివారం ఉదయం ముంబైకి బయలురేది వెళతాడమెస్సీ టూర్ కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మెస్సీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, స్టేడియం దగ్గర అభిమానులు సహకరించాలని కోరారు. టికెట్ ఉన్నవారు మాత్రమే స్టేడియానికి రావాలని సూచించారు. ఆదివారం ముంబైలోనే గడపనున్న మెస్సీ చివరి రోజు న్యూఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీతో భేటీ కానున్నాడు.

మంత్రనగరిలో మెస్సీ

అతడి పేరు వింటే చాలు సాకర్ ప్రపంచం పూనకాలతో ఊగిపోతుంది. అతడి ఆట ప్రత్యక్షంగా చూడాలనుకునేవారు లక్షల్లో ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఇతడిని అభిమానిస్తుంటారు. అతడి ఆట అలా ఉంటుంది మరి. అతనెవరో కాదు అర్జెంటీనా సాకర్ దిగ్గజం లియోనెల్ మెస్సీ.. ప్రస్తుతం ఫుట్‌బాల్ ఆడుతున్నవారే కాక.. ఆల్ టైంలో చూసినా.. ఫుట్‌బాల్ దిగ్గజాల్లో సైతం ఇతడి పేరు ముందువరుసలోనే ఉంటుంది. మైదానంలో చిరుతలా కదులుతూ గోల్స్ చేస్తుంటాడు. దిగ్గజాలకే దిగ్గజంగానూ పేరుగాంచాడు. అలాంటి ఆటగాడు 14 ఏళ్ల తర్వాత భారత్‌కు వస్తున్నాడు. ఈ సాకర్ సూపర్ స్టార్‌ను చూసేందుకు యావత్ భారత్ ఫుట్‌బాల్ అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారమన దేశంలో క్రికెట్ కే క్రేజ్ ఎక్కువ... మిగిలిన ఏ క్రీడలూ కూడా క్రికెట్ తో పోలిస్తే అభిమానులు తక్కువే.. కానీ ప్రపంచంలో మోస్ట్ పాపులర్ స్పోర్ట్ మాత్రం ఫుట్ బాలే... ఎందుకంటే 200 దేశాల్లో సాకర్ ను ఆడుతుంటారు. క్రికెట్ ఆడే వేరే దేశాల్లోనూ ఫుట్ బాల్ కు ఓ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అర్జెంటీనా, బ్రెజిల్ , ఇటలీ, ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చుగల్, నెదర్లాండ్స్.. ఇలా ఏ దేశంలో చూసినా సాకర్ క్రేజ్ మామూలుగా ఉండదఅందుకే ఫుట్ బాల్ లో స్టార్ ప్లేయర్స్ ఆయా దేశాల నుంచే వస్తుంటారు. ఇదే కోవలోకి వస్తాడు అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ...అరంగేట్రం నుంచే సంచలన ప్రదర్శనతో అదరగొట్టిన లియోనల్ మెస్సీ.. 1987 జూన్ 24న అర్జెంటీనా రోసారీలో జన్మించాడు. దేశ జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు ఆడుతున్నప్పటికీ.. స్పానిష్ ఫుట్‌బాల్ క్లబ్ బార్సిలోనాతోనే ఎక్కువ ప్రాచుర్యం పొందాడు. ఆ క్లబ్‌తో అతడికి విడదీయరాని అనుబంధం ఉంది. 2003లో తొలిసారి బార్సిలోనా క్లబ్ తరఫున అరంగేట్రం చేశాడు. అప్పుడతని వయసు 17 ఏళ్లేఫుట్‌బాల్ ఆడొద్దన్నారు.. కట్ చేస్తే అడుగుల తొమ్మిది అంగుళాలు.. మొహంపై ఎప్పటికీ చెరగని చిరునవ్వు.. 20 ఏళ్లుగా తన ఆటతో అభిమానులను అలరిస్తూ వస్తున్నాడు. మారడోనా తర్వాత అర్జెంటీనా ఫుట్‌బాల్ అభిమానులకు అతడు ఆరాధ్య దైవం. ఆయనే గ్రేటెస్ట్ ఆఫ్ ది ఆల్‌టైమ్ (%+ూూ%), స్టార్ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ. లెక్కలేనన్ని అవార్డులు, లెక్కకు మించి ట్రోఫీలు, ప్రతిష్ఠాత్మక ఫిఫా వరల్డ్‌కప్‌తో పాటు మినీ వరల్డ్ కప్‌గా భావించే కోపా అమెరికా కప్‌ను అర్జెంటీనాకు అందించడంలోనూ మెస్సీ పాత్ర కీలకఅలాంటి మెస్సీ నేడు హైదరాబాద్‌లో అడుగుపెడుతున్నాడంటే ఆ సందడి మామూలుగా ఉండదు కదా మరి!. కానీ 11 ఏళ్ల వయసులో హార్మోన్ గ్రోత్ లోపంతో బాధపడ్డ మెస్సీని వైద్యులు ఫుట్‌బాల్ ఆడొద్దని హెచ్చరించారు. కానీ పట్టు వదలని విక్రమార్కుడి లాగా తన లోపాన్ని అధిగమించిన మెస్సీ ఇవాళ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫుట్‌బాల్ ఆటగాడిగా నిలిచి చరిత్ర సృష్టించాడు. అతని బాల్యం ఒకసారి పరిశీలించి చూసేలియోనల్ మెస్సీ.. 1987, జూన్ 24న శాంటా ఫే ప్రావిన్స్‌లోని రోసారియోలో జన్మించాడు. స్థానిక స్టీల్ ఫ్యాక్టరీలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జార్జ్ మెస్సీ, సెలియా కుసిట్టిని దంపతులకు మూడో సంతానం. తండ్రి స్వతహాగా ఫుట్‌బాల్ ఆటగాడు కావడంతో మెస్సీకి చిన్నప్పటి నుంచే ఫుట్‌బాల్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. నాలుగేళ్ల వయసు నుంచే ఫుట్‌బాల్ ఆడడం మొదలుపెట్టిన మెస్సీకి తండ్రి జార్జ్ మెస్సీ తొలి కోచ్ అని చెప్పొచ్చు. ఆ తర్వాత అప్పటికే ఫుట్‌బాల్ ఆటలో పేరు సంపాదించిన తన సోదరులు రోడ్రిగో, మాటియాస్‌లు.. మెస్సీకి ఆటకు సంబంధించిన మెళుకువలు నేర్పించారు. కానీ 11వ ఏట మెస్సీ జీవితంలో రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. ఒకటి తన అమ్మమ్మ సెలియా మరణం.. రెండోది గ్రోత్ హార్మోన్ లోపం బయటపడడం.

అంతుచిక్కని వ్యాధి..

మెస్సీకి 11 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు .. గ్రోత్ హార్మోన్ లోపం (%+ఎణ%) ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో మెస్సీ జీవితంలో ఫుట్‌బాల్ ఆటగాడు కాలేడని వైద్యులు ప్రకటించారు. అయితే మెస్సీకి చికిత్స చేయించేందుకు అప్పట్లోనే నెలకు అంతంత మాత్రమే కావడంతో అతని చికిత్సకు డబ్బులు సర్దుబాటు కాక కష్టంగా మారిపోయింది. దీంతో మెస్సీ తండ్రితో ఉన్న అనుబంధం బార్సిలోనా ఫుట్‌బాల్ క్లబ్ సాయపడేలా చేసింది. ఈ నేపథ్యంలోనే మెస్సీ కుటుంబానికి అండగా నిలబడిన బార్సిలోనా చికిత్స మొత్తం ఖర్చును భరించింది. అలా 11 ఏళ్ల వయసులోనే మెస్సీ బార్సిలోనా ఫుట్‌బాల్ క్లబ్‌కు రుణ పడిపోయాడు. ఆ తర్వాత చాలా ఏళ్ల పాటు బార్సిలోనా క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..ఆ సుప్రీం ఎవరు?

మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ప్రధాన నిందితుడు (ఏ1), రాష్ట్ర ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టీ ప్రభాకర్ రావు ఎట్టకేలకు చట్టం ముందు తలవంచారుఅనారోగ్య కారణాలతో ఇటీవలి వరకు అమెరికాలో ఉంటూ దర్యాప్తు నకు దూరంగా ఉన్న ఆయన.. సుప్రీంకోర్టు సీరియస్ ఆదేశాల మేరకు శుక్రవా రం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, సిట్ అధికారుల ఎదు ట బేషరతుగా లొంగిపోయారు. ప్రభాకర్‌రావు లొంగిపోయిన వెంటనే సిట్ అధికారులు ఆయనను అధికారికంగా అరెస్ట్ చేశారుఉస్మానియా ఆసుపత్రి వైద్యులతో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో కీలక సమాచారం రాబ ట్టాల్సి ఉన్నందున నిందితుడిని తమకు అప్పగించాలని సిట్ కోరింది. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రభాకర్ రావును వారంరోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసిందిషరతులతో కూడిన విచారణ.. ప్రభాకర్‌రావు వయసు, ఆయన క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు మానవతా దృక్పథంతో కొన్ని కీలక ఆదేశాలు జారీ చేసింది. సిట్ విచారణ ఈ షరతులకు లోబడే జరగనుంది. విచారణ పేరుతో నిందితుడిని శారీరకంగా హింసించకూడదు. ఆయనకు భౌతికంగా ఎలాంటి హాని తలపెట్టవద్దు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయనకు ఇంటి నుంచి తెచ్చిన భోజనం, అవసరమైన మందులు అందించేందుకు అనుమతి ఉంది. విచారణ సమయంలో ఆయన న్యాయవాది కంటికి కనిపించే దూరంలో ఉండొచ్చు, కానీ వారి సంభాషణ వినిపించేంత దగ్గరగా ఉండకూడదు. చట్టప్రకారం, గౌరవప్రదంగా విచారణ జరిపి, వారంరోజుల తర్వాత నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

సిట్ క్వశ్చన్ బ్యాంక్..

ప్రభాకర్‌రావు కస్టడీకి రావడంతో సిట్ అధికారులు ఆయన కోసం ప్రత్యేక ప్రశ్నావళిని సిద్ధంచేశారు. ప్రధానంగా ఐదు అంశాలపై ఆయనను ప్రశ్నించనున్నారు. 1. ఫోన్ ట్యాపింగ్‌పై ఆదేశాలు ఎవరివి..? ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్నప్పుడు కేవలం శాంతిభద్రతల కోసమే కాకుండా.. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టమని ఎవరు ఆదేశించారు..? అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశించారా.. లేక మరెవరైనా ఆదేశాలిచ్చారా..?

2. గతంలో అరెస్టయిన టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు తన రిమాండ్ రిపోర్టులో బీఆర్ఎస్ సుప్రీం ఆదేశాల మేరకే తాము పనిచేశామని పేర్కొన్నారు. ఆ సుప్రీం ఎవరన్నది ప్రభాకర్ రావు నోట వెలువడాల్సి ఉంది.3. 2023 డిసెంబర్ 4న ఎన్నికల ఫలితాలు వస్తున్న సమయంలో.. ఎస్ఐబీ ఆఫీసులోని హార్డ్ డిస్క్‌లు, సర్వర్లను కట్టర్లతో ధ్వంసం చేసి మూసీలో పారేయమని ప్రణీత్‌రావుకు ఎవరు చెప్పారు..?4. దర్యాప్తుకు కీలకమైన తన ఐఫోన్ ఐ-క్లౌడ్ పాస్‌వర్డ్‌లను ప్రభాకర్‌రావు మార్చేశారని సిట్ ఆరోపిస్తోంది. ఇప్పుడు ఆ పాస్‌వర్డ్‌లను సేకరించి డేటాను రిట్రీవ్ చేయడం సిట్ ముందున్న పెద్ద సవాలు5. ఫోన్ ట్యాపింగ్ సమాచారంతో వ్యాపారవేత్తలను బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారా.. ఆ నగదును ఎన్నికల్లో వాడారా..?ప్రభాకర్‌రావు వాంగ్మూలం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. ఆయన గనక అప్పటి ప్రభుత్వ పెద్దల పేర్లను బయటపెడితే.. బీఆర్ఎస్ పార్టీకి, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబానికి ఇబ్బందులు తప్పకపోవచ్చు. మరోవైపు, ఈ కేసును ఓ కొలిక్కి తెచ్చి దోషులను శిక్షించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. వారం రోజుల విచారణలో ఎలాంటి సంచలనాలు బయటపడతాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఆడ బిడ్డగా వస్తున్నది ఆశీర్వదించండి

## గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి






తరంగాలు డిసెంబర్ 12 చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని మేడిపల్లి సంధ్యను గెలిపించాలని ఉప్పరపల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు వట్టె.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ప్రచారంలో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గ్రామంలోని నీటి సమస్యను మురికి కాలువల సమస్యను ఆయా సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామనీ తెలిపారు అమూల్యమైన ఓటును ఫుట్ బాల్ గుర్తుకు వేసి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని తెలిపారు. గ్రామంలో మహిళలు,యువకులు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టె.తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ అందె వెంకటేశ్వర్లు, మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి, పెండ్లి ప్రభాకర్, మహమ్మద్ రైముద్దీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 'గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు' భూముల సేకరణపై యథాతథ స్థితి

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా రావిర్యాల వద్ద ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.13 నుంచి చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి... పిటిషనర్ల భూసేకరణ ప్రక్రియపై యథాతథ స్థితిని కొనసాగించాలంటూ శుక్రవారం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం గత ఏడాది అక్టోబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ ఎన్.మౌనిక మరో 29 మంది హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ ఔటర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం పిటిషనర్లకు చెందిన 36 ఎకరాలు సహా 447 ఎకరాలు సేకరిస్తోందన్నారు. భూసేకరణ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోందని, పిటిషనర్లకు నోటీసు ఇవ్వకుండా, అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించకుండానే భూమిని స్వాధీనం చేసుకుంటున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'మొత్తం 447 ఎకరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. జాబితాలోని ఎక్కువ మంది ఇప్పటికే అంగీకరించి పరిహారం తీసుకున్నారు. రూ.60 కోట్ల వరకు చెల్లింపులు జరిగాయి. సమ్మతితో పరిహారం తీసుకున్న వారిలో పిటిషనర్లు కూడా ఉన్నారు. సెక్షన్ 15(1) విచారణలోనూ వారు పాల్గొన్నారు. వారు ఇచ్చిన వినతులను ఇప్పటికే పరిష్కరించాం' అని వివరించారు. వాదనలను విన్న న్యాయమూర్తి పిటిషనర్ల భూములపై యథాతథస్థితి కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. భూసేకరణ ప్రక్రియ తుది తీర్పునకు లోబడి ఉంటుందన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేశారు.

# పోలింగ్ సిబ్బందికి నిబంధనల ప్రకారం గౌరవ వేతనం చెల్లించాలి

**కనీస సౌకర్యాలతో పాటు**

**రవాణా సౌకర్యం కల్పించే పూర్తి బాధ్యత అధికారులదే**

**ఆడిట్ లేని సొమ్ము కు కూడా కొర్రీలు ఎందుకు...?**

**ఎలక్షన్ మరుసటి రోజు ఆన్ డ్యూటీ గా**

**పరిగణించని అధికారులు. విధిలేక సెలవుల్లో సిబ్బంది**

**అధికారుల ఈ తీరును**

**విమర్శిస్తూ,అసహనం వ్యక్తం చేస్తున్న పోలింగ్ సిబ్బంది**



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.12, తరంగాలు:గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి నిబంధనల ప్రకారం గౌరవ వేతనం చెల్లించాలని,అలాగే ఎన్నికల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, కౌంటింగ్ ముగిసాక సిబ్బంది ఇంటికి చేరుకోవడానికి కావలసిన రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని, అంతేకాదు మరుసటి రోజును ఆన్ డ్యూటీ గా పరిగణించాలని అందుకు తగినట్లుగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సిబ్బంది ఎదుర్కొంటున్న ఈ సమస్యల పట్ల అధికారుల తీరును నిరసిస్తూ కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో ప్రాథమికోన్నత పాఠశాల అర్పనపల్లి యందు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొంటున్న రిటర్నింగ్ ఆఫీసర్లకి 3500, ప్రిసైడింగ్ ఆఫీసర్లకి 2500, పోలింగ్ ఆఫీసర్లకి 1300 ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ వీరికి భోజనం వసతి కల్పించామనే సాకుతో రిటర్నింగ్ ఆఫీసర్లకు, ప్రిసైడింగ్ ఆఫీసర్లకి 2000, పోలింగ్ ఆఫీసర్ కు 800 ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారని, వెంటనే ప్రశ్నిస్తే అధికారుల నుంచి తగిన స్పందనలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆ పోలింగ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కానీ జనగాం జిల్లాలో భోజనం పెట్టినప్పటికీ నిబంధన ప్రకారమే వారు గౌరవ వేతనం చెల్లించారని గుర్తు చేశారు. ఆడిట్ లేని సొమ్ము కు కూడా అధికారుల అభ్యంతరాలు ఏంటో అర్థం కావట్లేదని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. చాలా ఎన్నికల కేంద్రాల్లో రాత్రి రెండు గంటల వరకు కూడా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగిందనే విషయం అందరికీ తెలిసిందేనని, ఆ సమయం వరకు అక్కడే ఉన్న పోలింగ్ సిబ్బంది తమ ఇంటికి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడ్డారని, అధికారులు కనీసం రవాణా సౌకర్యం కూడా కల్పించలేదని, బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూడడం మాత్రమే వారి బాధ్యత కాదని, పోలింగ్ సిబ్బంది యొక్క సంక్షేమం కూడా వారి బాధ్యతే అనే విషయం వారు గుర్తించాలని కోరారు. అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆరోజు పాఠశాలకు ఎలా హాజరవుతారని ప్రశ్నించారు?. జగిత్యాల ములుగు,వరంగల్, పెద్ద పెల్లి లాంటి కొన్ని జిల్లాలలో ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించారని, మన మహబూబాబాద్ తో పాటు చాలా జిల్లాలలో ఈ సౌకర్యం ఎందుకు కల్పించలేదో అధికారులే వివరించాలన్నారు. శిక్షణ కార్యక్రమాలకు ఆలస్యంగా వస్తే పెన్నుతో కొరడా ఝులిపించి భయభ్రాంతులకు గురి చేసే అధికారులు, పోలింగ్ సిబ్బంది యొక్క ఇబ్బందులను మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, భూక్య శ్రీను,సురేష్ కుమార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు



## మహబూబాబాద్ సబ్ జైలులో సీపీఆర్ పై శిక్షణ శిబిరం

మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.12,తరంగాలు :మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్య కళాశాల వైద్యుల సహకారంతో శుక్రవారం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా మహబూబాబాద్ సబ్ జైలు లో సీపీఆర్ సాంకేతికతలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. మహబూబాబాద్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా.వెంకట్ ఆధ్వర్యంలో గుండె వైఫల్య సమయంలో ప్రాణాలు కాపాడే అతి ముఖ్యమైన సీపీఆర్ విధానాన్ని విచారణ ముద్దాయిలకు వివరించారు. పెద్ద వారిలో ఛాతీ కుదింపు మరియు కృత్రిమ శ్వాస నిష్పత్తి 30:2, మరియు ఛాతీ కుదింపు లోతు 5 సెం. మీ చేయాలనీ డా. సూర్య కుమారి వివరించారు. ఒక సంత్సరంలో లోపు పిల్లల్లో సీపీఆర్ చేసే విధానాన్ని డా.శిరీష్, డా.వంశిలు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా, సరళంగా వివరించారు. అనంతరం పలువురు విచారణ ముద్దాయిలతో కూడా సీపీఆర్ విధానాన్ని చేయించారు. న్యాయ సేవా సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ ఖైదీలకు




ఆరోగ్య సంబంధిత మౌలిక హక్కులు, నాణ్యమైన చికిత్స పొందే హక్కు ఉన్నాయన్నారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రమేష్, డిప్యూటీ జైలర్ బిక్షపతి, జైల్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్ వీరాస్వామి పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో సాదన కమిటి



మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.12,తరంగాలు :ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూగత కొన్ని మాసాలుగా మహబూబాబాద్ లో రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం స్థల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, జాతీయ స్థాయిలో కూడా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ లోనే ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి స్థలసేకరణ, ఇతర అంశాలపై స్పష్టంగా ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో సాదన కమిటీ కన్వీనర్ డా. దోలి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ మైస శ్రీనివాసులు, కో కన్వీనర్ లు మార్నేని వెంకన్న, గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, పిల్లి సుధాకర్, గోన శ్యామ్ రావు,ఘనపురపు అంజయ్య,భూక్య శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ సెంటర్ తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

పాలేరు ఆర్సీ,12 డిసెంబర్ (తరంగాలు) : కూసుమంచి మండలకేంద్రంలోని ఎంఆర్సీ సెంటర్ నందు శుక్రవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జీ శ్రీలత, రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో జశ్వంత్ కుమార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీలత మాట్లాడుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్రతిఒక్కరు తమ ఓటు అధికారుల సూచనప్రకారం స్వేచ్ఛగా వేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఉండే సిబ్బందికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ విధమైన ఆటంకం లేకుండా




ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో పాటు తహసీల్దార్ రవికుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్

## ముసుగులో విలేకరుల వసూళ్లు దందా

**ఎస్ఐ ఉపేందర్**



తొర్రూర్ డిసెంబర్ 12 తరంగాలు..

ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులమని నటిస్తూ బలవంతంగా వసూళ్లు చేసిన సంఘటనలో ఒక నిందితుడిని తొర్రూరు పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 11 సాయంత్రం 4.30 గంటలకు ధరావత్ ఆనంద్ (ములుగు) పోచంపల్లి గ్రామం, పెద్ద వంగరకు వెళ్తుండగా పాలకేంద్రం వద్ద లిక్కర్ కొనుక్కొని కారులో బయలుదేరాడు. ఈ సమయంలో పోలీస్ సైరన్ ఉన్న కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతడిని వెంబడించి అడ్డగట్టి, కారులోని మద్యం ఆధారంగా కేసు పెడతామని బెదిరించి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. భయపడ్డ ఆనంద్ తన బంధువుల ద్వారా ఒక లక్ష రూపాయలు ఏర్పాటు చేసి ఇవ్వగా, నిందితులు అతని కారు, డ్రైవర్‌ను విడిచిపెట్టారు. ముగ్గురిలో ఒకరు సివిల్ డ్రెస్‌లో, ఇద్దరు అయ్యప్ప మాలలో ఉన్నట్లు తెలిసింది. కారు ఆధారంగా ఒక నిందితుడిని జాటోత్ ఉపేందర్ సింగ్ (సిగ్నేచర్ డిజిటల్ స్టూడియో యాంకర్‌బీ జర్నలిస్టునని చెప్పుకునేవాడు)గా గుర్తించి, అతన్ని అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి వసూలు చేసిన 50,000 రూపాయలు, ఘటనలో ఉపయోగించిన కారు, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇతని ఒప్పుకోల మేరకు మిగతా ఇద్దరు వ్యక్తులలో ఒకరు ప్రముఖ పత్రిక విలేకరి, మరో ప్రముఖ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా గుర్తించారు. త్వరలో వారిని పట్టుకొని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై జి. ఉపేందర్ తెలిపారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## అభివృద్ధి చేసి చూపిస్తా

(తరంగాలు డిసెంబర్ 12 చెన్నారావుపేట)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి పంచాయతీ ఎన్నికల అనే పద్యంలో సర్పంచ్ బరిలో నిల్చున్న అభ్యర్థి మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి వైపు ప్రయాణించే విధంగా చేస్తానని ఉప్పరపల్లి బి.ఆర్.ఎస్. పార్టి సర్పంచ్ అభ్యర్థి చిలపాక అనిత అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చిలపాక అనిత బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని కోరారు. ప్రజలకు అన్నివేళలు అందుబాటులో ఉంటా నని సేవలు అందిస్తానని వారు అన్నారు కావున సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పి.ఎ.సి.ఎస్. చైర్మన్ చింతకింది వంశీ, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, చింతకింది అశోక్, ఊడుగుల సాంబయ్య, అందె వెంకట్ రాములు, రాములు కార్యకర్తలు ఉన్నారు.




# ప్రభుత్వంపై వ్యతిరేకతకుపంచాయతీ ఎన్నికలే నిదర్శనం

హైదరాబాద్, డిసెంబర్ 12 (విజయక్రాంతి): పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాల పర్యటన పేరిట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే ప్రచారం చేసినా పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కూడా కాంగ్రెస్ దాటకపోవడం ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తొలిదశ పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా హోరాహోరీగా పోరాడి సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులకు శుక్రవారం ఎక్స్ వేదికగా శుభా కాంక్షలు తెలిపారుకాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచకపర్వాన్ని ఎదుర్కొని నిలబడిన గులాబీ సైనికులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగినప్పటికీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాలతో రుజువైపోయిందని తెలిపారురాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని, బీజేపీకి స్థానం లేదని కూడా తొలిదశ పంచాయతీ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయని స్పష్టంచేశారు. వచ్చే మూడేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని, గ్రామస్థులు నిర్ధారణకు రావడం వల్లే అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం, అనేకచోట్ల 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైనట్టు స్పష్టంగా అర్థమైపోతున్నదని ఎద్దేవాచేశారురెండేళ్లు గడిచినా ఆరు గ్యారంటీల పేరిట చేసిన సీఎం రేవంత్ మోసం, పెన్షన్ల పెంపు పేరిట చేసిన ద్రోహం, మహాలక్ష్మి పేరిట చేసిన దగా, తులం బంగారం పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రజలు మరిచిపోలేదని ఈ ఫలితాలు తేల్చిచెప్పాయని స్పష్టంచేశారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లను, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీని, చివరికి పండించిన పంటను అమ్ముకోలేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తుపెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువుచేశాయని తెలిపారుపదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో రెండేళ్లుగా పడకేసిన పాలన, గాడితప్పిన పారిశుద్ధ్యం, చివరికి ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని దుస్థితి వంటి అంశాలన్నీ పల్లె ప్రజలను ఆలోచింపజేసినట్టు ఫలితాలు స్పష్టంచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే, పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని హెచ్చరించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికలో గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు.

# ఊరు అభివృద్ధి కావాలో... ఆగం కావాలో ప్రజలు ఆలోచించాలి

**గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుంది**

**సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 12,తరంగాలు :ఊరు అభివృద్ధి కావాలో... ఆగం కావాలో ప్రజలు ఆలోచించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, పున్నేల్, ఒంటిమామిడిపల్లి, ఉడుతగూడెం, లింగమొరిగూడెం, రాంనగర్, నందనం, కక్కిరాలపల్లి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం



అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు. గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ



అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్,



వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జేబీఎం అధ్యక్షులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నా









# ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నల్లబెల్లి,12 డిసెంబర్, తరంగాలు:ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో నల్లబెల్లి,గీసుకొండ, సంగెం, , దుగ్గొండి మండలాల్లో డిసెంబర్ 14 ఆదివారం జరుగనున్న పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం గీసుకొండ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అలాగే హరిత పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద





పోలింగ్ సిబ్బంది రాకపోకలు సజావుగా సాగడానికి అవసరమైన క్యూలైన్లు, సహాయ కేంద్రాలు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని ఆమె ఆదేశించారు.పోలింగ్ మెటీరియల్ పంపిణీ పూర్తిగా సమయానుసారంగా, జాగ్రత్త చర్యల తో పాటు పోలింగ్ విధానం పారదర్శకంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండలానికి రెండు పోలింగ్ హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా గీసుకొండ మండలంలో హరిత పోలింగ్ కేంద్ర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పరిశీలించిన హరిత పోలింగ్ స్టేషన్ వద్ద పర్యావరణహిత చర్యల అమలు, శుభ్రత, తాగునీటి సౌకర్యం, మహిళలు%-%వృద్ధులు%-%వికలాంగులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. బూత్ సమీపంలో చెట్లు, మొక్కలు, గ్రీన్ థీమ్ అమలు ప్రసంసనీయమైనప్పటికీ, ఓటర్ల సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పోలింగ్ కౌంటింగ్ ఒకే రోజు నిర్వహించుటకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యుత్, ఇంటర్నెట్, భద్రత వంటి అంశాలను ముందుగానే ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.ఈ సందర్శనలో వరంగల్ ఆర్డీవో సుమ జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, గీసుకొండ తహసిల్దార్ రియాజ్ ఉద్దీన్, గీసుకొండ ఎంపిడిఓ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 12,తరంగాలు : రాజీతో సమస్యను పరిష్కరించుకోవాలనివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.ఈ నెల 21వ తేదీ ఆదివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 21, ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం వరంగల్ ఏ. ఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు

# ప్రజలందరూ ఆరోగ్య సౌకర్యాలను వినియోగించుకోవాలి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 12,తరంగాలు :ప్రజలందరూ ఆరోగ్య సౌకర్యాలను వినియోగించుకోని, ఆరోగ్యవంతులుగా ఎదగాలనివరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ కెమిస్ట్ భవనంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం డిసెంబర్ 12 పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వైద్య ఆరోగ్య వసతులు పట్టణము నుండి ఆదివాసి పల్లె వరకు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని,జనాభాను దృష్టిలో ఉంచుకొని,అందరికీ ఆరోగ్య సేవలు, సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.అందరికీ ఆరోగ్యం పొందే హక్కు ఉంది కాబట్టి అందరం ఆరోగ్య వసతులు సౌకర్యాలు వినియోగించుకొని, ఆరోగ్యవంతులుగా ఎదుగుదామని, "ఆరోగ్యమే మహాభాగ్యము " అని అందరు గ్రహించాలని కోరారు.వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ వారు అందించిన సహకారంతో, ఇంకా మా ఆరోగ్య వసతులను మెరుగుపరచుకుంటామని అన్నారు.అనంతరం ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ

హాస్పిటల్లో అన్ని విభాగాలకు అన్ని వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు ఈ సౌకర్యాలను వైద్య సేవలను వినియోగించుకొని సిబ్బందికి సహకరించాలని కోరినారు.



వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ డిప్యూటీ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీనివాస రావు మాట్లాడుతూ... అంతర్జాతీయ ఆరోగ్య కవరేజ్ దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటా తిరిగి మహిళల శిశువుల వయోవృద్ధుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పరీక్షలు మందుల సౌకర్యం కల్పించాలని కోరారు. వరంగల్ జిల్లాలో పట్టణ మండల గ్రామ స్థాయిలలో ప్రజలందరికీ ఆరోగ్య సౌకర్యం ఆరోగ్య వసతులు కల్పించాలని కోరారు. జెన్ను ఆనందకుమార్ ఎక్స్ ఏ జి పి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో సమస్యలు ఉంటే డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ వరంగల్ వారికి తెలియజేస్తే వారు సహాయం అందిస్తామని తెలిపారు.సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ ఎంజిఎం హాస్పిటల్ యందు వయోవృద్ధులకు ఓపి లైను మెరుగుపరచాలని, ఎంజీఎం హాస్పిటల్ నందు జెరియాట్రిక్ వార్డు ఏర్పాటు చేయాలని కోరినారు. కేఎంసి సూపర్ స్పెషాలిటీ యందు అచటనే రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసి, వయోవృద్ధులకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.ప్రత్యేక వయోవృద్ధుల శిబిరం ఏర్పాటు చేసి వయవృద్ధులకు వయసు రీత్యా వచ్చే వ్యాధులను ఎదుర్కోవడానికి ప్రత్యేక వయోవృద్ధుల ఇంజక్షన్ ఇవ్వవలసిందిగా కోరారు. స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి మాట్లాడుతూ

ఆరోగ్య సిబ్బందితో హెల్త్ క్యాంపు ప్రజల సౌకర్యార్థము నిరంతరము నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ఎంజీఎం సీకేఎం ఆర్ఎంవోలు ,ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, వైద్య ఆరోగ్య సిబ్బంది , వయోవృద్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.రి

# వాలీబాల్ జాతీయ జట్టు కోచ్ గా జీవన్ గౌడ్



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 12,తరంగాలు :వాలీబాల్ జాతీయ జట్టు కోచ్ గా జీవన్ గౌడ్ ఎంపికయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం లో ఝూంజహును జిల్లా పీలాని లో ఈనెల 16వ తేదీ నుంచి జరిగే 49 వ జూనియర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ బాలుర జట్టుకు బత్తిని జీవన్ గౌడ్ కోచ్ గా నియమించబడ్డారు. హనుమకొండ జిల్లా పంథిని గ్రామానికి చెందిన జీవన్ గౌడ్ హనుమకొండ జిల్లా డీఎస్ ఏ కోచ్ గా పనిచేస్తున్నారు. జాతీయ జట్టు కోచ్ ఎంపికైన జీవన్ ను హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, జనరల్ సెక్రటరీ ఎన్ వి హన్మంత్ రెడ్డి, అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# ఏస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ తో కేటీఆర్,ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రులు భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 12,తరంగాలు : ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,సమాజ్ వాదీ పార్టీ అధినేత,లోకసభ సభ్యులు అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్ లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును బంజారాహిల్స్ నందినగర్ లోని నివాసంలో కలిశారు.నందినగర్ వద్ద బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు అఖిలేష్ యాదవ్ కు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులతో భేటీ అయ్యారు.సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో వారు దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ





పరిస్థితులను గురించి చర్చించారు.ఏస్పీ అధినేత అఖిలేష్ యాదవ్,ఆయనతో పాటు వచ్చిన నాయకులను కేటీఆర్, హరీష్ రావు, శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,కాలేరు వెంకటేష్,మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి,బీసీ కమిషన్ మాజీ సభ్యులు కోతి కిశోర్ గౌడ్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.ఆ తర్వాత కేటీఆర్, అఖిలేష్ యాదవ్ లు విలేకరులతో మాట్లాడారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,12 డిసెంబర్, తరంగాలు:** సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి, ఈ నెల 14న జరుగనున్న రెండవ విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను వివరంగా పరిశీలించారు. ఈ విడతలో నాలుగు మండలాల్లో నిర్వహించనున్న పోలింగ్‌కు సంబంధించి పోలింగ్ సామగ్రి, లాజిస్టిక్స్, సిబ్బంది కేటాయింపు మరియు భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.తదుపరి, దుగ్గొండి మండలంలోని



దేశాయిపల్లి మరియు వేకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న హరిత పర్యావరణహిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పర్యావరణ హిత చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన వ్యవస్థలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.ఈ సందర్శనలో జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీఓ ఉమారాణి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

### పలు సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు బొచ్చు ప్రసాదరావు



**మెలియాపుట్టి 12 డిసెంబర్, తరంగాలు:**మెలియాపుట్టి మండలంలో ఉన్న పలు సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కోసమాల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెలియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కలసి మెలియాపుట్టి మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిష త్ పాఠశాలు మరియు మండల పరిషత్ పాఠశాల లలో కొన్ని శిథిల అవస్థలో ఉన్న కొన్ని భవనాలు, మరికొన్ని అద్దె భవనంలో ఉన్నవి అలాగే అధనపు భవనములు కొరత, కొన్ని పాఠశాల లలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, క్రీడ మైదానాలు లేక విద్యార్థినీ విద్యార్థులు పడుతున్నా సమస్యల గురించి విషయం గురించి అలాగే మండలంలోని రోడ్ల సమస్యలపై, త్రాగునీటి సమస్యలపై, డ్రైనేజీ సమస్యలపై, అలాగే మహేంద్రతనయ నది ఒడ్డున ఒక కిలోమీటర్ కాంపౌండ్ వాల్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేశారు. వినతి ప త్రంలో ఉన్న సమస్యలను పరిశీలించి సమస్యలను పరిష్కారిస్తారని మెలియాపుట్టి మండల

### వంశధార రిజర్వాయర్‌లో 4.86 లక్షల ఫింగర్లింగ్ చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**హిరమండలం12 డిసెంబర్, తరంగాలు:** మండలంలోని బి.ఆర్.ఆర్ వంశధార రిజర్వాయర్‌లో శుక్రవారం మొత్తం 4 లక్షల 86 వేల ఫిష్ ఫింగర్లింగ్ (80ఎం ఎం%-%100ఎంఎం సైజు) చేప పిల్లలను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు విడుదల చేశారు. శ్రీకాకుళం ఫిష్ సీడ్ ఫామ్ మరియు ఇచ్ఛాపురం గవర్నమెంట్ సీడ్ ఫామ్ సహకారంతో ఈ చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో కీలకం.అధిక నాణ్యత కలిగిన చేప పిల్లల విడుదలతో వంశధార రిజర్వాయర్‌లో చేపల ఉత్పత్తి రెట్టింపు అవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారుల ఆదాయ వృద్ధికి%శ్రీ% ప్రభుత్వం కట్టుబడి ఉంది. మత్స్య సంపద,మంచి జీవనోపాధి కల్పించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. మత్స్య శాఖ ఏడి సంతోష్ మాట్లాడుతూ డిడి సత్యనారాయణ ఆదేశాల మేరకు రిజర్వాయర్లో 12 లక్షల పద్నాలుగు వేల చేప పిల్లలను విడుదల



చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ చాప పిల్లల్లో మూడు రకాలైన వాటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి మత్స్య సంపత్ కింద మరో కొన్ని చేప పిల్లల విడుదల చేయనున్నామని మొత్తం కలిపి 15 లక్షల పద్నాలుగు వేల చేప పిల్లలను విడుదల చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. స్వదేశీ మత్స్యకార సంఘం కుటుంబ సభ్యుల ఆర్థిక జీవన భృతికి ఈ చేప పిల్లలను విడుదల చేస్తున్నామని అన్నారు. అలాగే మండలంలో ఆరు మత్స్య సహకార సంఘాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని అందులో నాలుగు మత్స్య సహకార సంఘాల అభివృద్ధికి మొదటి విడతగా 90 వేల చొప్పున విడుదలయ్యాయని అన్నారు. మిగిలిన వాటిని త్వరలో ప్రణాళికలు పంపి విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తిరుపతిరావు, జడ్పిటిసి బుచ్చిబాబు, ఎంపీటీసీలు శంకర్రావు, బుడ్డమ్మ, సర్పంచ్ రోజా రాణి, మత్స్య శాఖ మండలాధికారి ముసలి నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఢిల్లీశ్వరరావు, ఎంపీడీవో కాళీ ప్రసాద్ రావు డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ సహకార సంఘ ఉపాధ్యక్షుడు రామారావు, డాక్టర్ శ్రీధర్, నాగేశ్వరరావు, పలువురు మత్స్యశాఖ సిబ్బంది, అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### నాటు సారాయీ తయారీ కేంద్రాలపై ఒడిస్సా ఎక్సైజ్ పోలీసుల తో సంయుక్త దాడులు



**కురుపాం 12 డిసెంబర్, తరంగాలు:** నవోదయం 2.0 కార్యక్రమంలో అమలు లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు వారి ఆదేశాలు మేరకు ఎ .సంతోష్ ఎ ఈ ఎస్ పార్వతీ పురం మన్యం వారి ఆధ్వర్యంలో ఈనెల 12వ తారీఖున ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారాయు తయారీ స్థావరాలు కలిగిన సందు బడి, తంబలబై మరియు రేగలపాడు గ్రామాలలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించగా నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 8,900 లీటర్ల పులిసిన బెల్లపు ఊట మరియు రవాణా కు సిద్ధంగా ఉంచిన 70 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వివివి శేఖర్ బాబు, బోర్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ వెంకటరాజు, రాజాం, చీపురుపల్లి, పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ ఎస్సై రాజేశ్వరి, కురుపాం స్టేషన్ ఎస్ఐ జె రాజశేఖర్ పాల్గొన్నారు. నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని , ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ – రవాణా – అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాసరావు ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటి చుట్టూ పరిసరాలను
# పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వేపాడ, 12 డిసెంబర్, తరంగాలు:-** ప్రతి ఒక్కరు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం జాకేరు గ్రామాన్ని సందర్శించిన ఆయన ఊరిలో మురుగు అపరిశుభ్రత పై అసహనం వ్యక్తం చేసారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. చెత్తను డంపింగ్ వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ అవగాహనా కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ నీరు దోమల పెంపకానికి దారితీస్తుందని దాంతో డెంగ్యూ వంటి వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. మండలవ్యాప్తంగా జరుగుతున్న డ్రైడే%-%ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రజలు సమర్థంగా అమలు చేసి కాలువలను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం కారకవలసిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు గిట్టిబాటు అయ్యే విధంగా పనులు చేపట్టాలన్నారు. అలాగే సోంపురం సచివాలయంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయలతో మాట్లాడారు. పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ పి. ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శ వి. కృష్ణారావు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అదనపు ఆదాయం



**హిరమండలం 12 డిసెంబర్, తరంగాలు:** ప్రకృతి వ్యవసాయంతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని ఏపీఎం సాయిలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల మహిళా సమైక్య లో ఏపీఎం ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమైక్యాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో ప్రకృతి వ్యవసాయం అనేది జరగాలి అని ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఎన్నో ఆరోగ్యమైన ప్రయోజనాలు ఉన్నాయని, గ్రామ పరిధిలో ఉన్న సభ్యులందరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తద్వారా ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఆదాయం పెరుగుతూ తద్వారా పేదరిక నిర్మూలన చేయడానికి అవకాశం ఉంటుందని మహిళా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం అనేది భూమి సారం కాపాడటానికి ప్రజల ఆరోగ్యం కాపాడటానికి మనకి ముందున్న ఒకే ఒక మార్గం. ప్రకృతి వ్యవసాయం ప్రతి మారుమూల గ్రామానికి చేరి ఆ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం రైతులందరూ ఆచరించి భూసారం పెంచుకోవాలని భవిష్యత్తు తరాలకి ఆరోగ్యకరమైన ఆహారము ఆరోగ్యకరమైన వాతావరణము ఆరోగ్యకరమైన భూమి ఇవ్వవలసిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల పైన ఉంది అని వారి భవిష్యత్తుకి మనమే బాధ్యులము కనుక తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని హిరమండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ ఎం టి పిల్ల సంజీవరావు తెలియజేయశారు. మండలంలో ప్రకృతి వ్యవసాయం జరుగుతున్న గ్రామాలతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేసే కార్యక్రమంలో భాగంగా నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ ప్రోగ్రాంలో తీసుకున్న కొత్త గ్రామపంచాయతీలు వివో లు,అ వివో పనిచేయడానికి ఎంపిక అయిన సిబ్బంది యొక్క పరిచయాలు చేపిస్తూ ఆ కొత్త గ్రామాలలో జరగబోవు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో రైతులు యొక్క పూర్తి సమాచారం తీసుకోవడానికి వెలుగు సిబ్బంది అందరూ కూడా పూర్తి సహకారాలు అందించాలని అధ్యక్షుల ప్రభావతి ఆధ్వర్యంలో తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎం టి రాములమ్మ, జి లత, వి శ్రీనివాసరావు, వెలుగు సీసీలు, గులుమూరు, కిట్టలపాడు యూనిట్స్ యొక్క సిబ్బంది ఉన్నారు.



# ఆ ఒప్పందం రద్దు వెనక రో-కో?

ఐసీసీ మీడియా హక్కులకు తగ్గిన డిమాంభారత్‌లో ఐసీసీ టోర్నీలకు సంబంధించి మీడియా హక్కుల ఒప్పందం నుంచి జియో హాట్‌స్టార్ సంస్థ తప్పుకోవడం ఇటీవల చర్చనీయాంశం అయింది. భారత్‌లో క్రికెట్ మ్యాచ్‌ల ప్రసారం కోసం సంస్థలు ఎగబడటమే చూస్తుంటాం. కానీ ఇలా మధ్యలో ప్రసారదారు ఒప్పందం నుంచి తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇందులో పరోక్షంగా విరాట్ కోహ్లి (%ఎఱతీa ఖశీష్ట్రశ్రీఱ%), రోహిత్ శర్మల (%=శీష్ట్రఱ్‌ వాష్ట్రుతీఝ%) పాత్ర ఉందనే చర్చ జరుగుతోందిప్పుడు. మరి ఈ ఒప్పందం రద్దుకు, వారికి ఉన్న సంబంధమేంటిప్రపంచంలో క్రికెట్‌కు అత్యధిక ఆదరణ ఉన్న దేశం భారత్ అని కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఇక్కడ క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి ప్రసార హక్కుల కోసం ఎప్పుడూ విపరీతమైన పోటీ ఉంటుంది. ప్రపంచంలో ఐసీసీ (%×జజ%) ఈవెంట్లు ఎక్కడ జరిగినా భారత్‌లో వీక్షణలు భారీగానే ఉంటాయి. ఆ ఒప్పందాల విలువ ఎప్పటికప్పుడు పెరుగుతూ ఉంటుంది కూడా. గత ఏడాది జియో హాట్‌స్టార్ సైతం భారత్‌లో ఐసీసీ ఈవెంట్ల మీడియా హక్కుల కోసం మూడేళ్ల కాలానికి ఏకంగా 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.27 వేల కోట్లు) చెల్లించేలా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)తో ఒప్పందం చేసుకుంది. కానీ ఏడాదిన్నర తిరిగేసరికే ఆ ఒప్పందం నుంచి తప్పుకోవాలని జియో హాట్‌స్టార్ నిర్ణయించుకోవడం ఐసీసీకి పెద్ద షాక్‌దీంతో 2026-29 కాలానికి గాను ఐసీసీ కొత్తగా బిడ్డింగ్ ప్రక్రియను నిర్వహించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2024-27 కాలానికి చేరుకున్న ఒప్పందంతో పోలిస్తే.. కొత్త ఒప్పందం విలువ తక్కువ కావడం గమనార్హం. ఈసారి 2.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.21.6 వేల కోట్లు) ఆదాయాన్ని అంచనా వేస్తోంది ఐసీసీ. జియో హాట్‌స్టార్ అర్ధంతరంగా ఒప్పందం రద్దు చేసుకోవడానికి, వచ్చే మూడేళ్లకు మీడియా హక్కుల విలువ తగ్గడానికి కోహ్లి, రోహిత్ టెస్టులు, టీ20ల నుంచి రిటైరవడం ఓ కారణమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాంవాళ్లు లేక స్టేడియాలు వెలవెలగత ఏడాది టీ20 ప్రపంచకప్ విజయానంతరం రోహిత్, కోహ్లి ఒకేసారి పొట్టి క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. భారత్ కప్పు గెలవడం, అందులో రో-కో భాగం కావడంతో ఆదరణ పరంగా సూపర్‌హిట్ అయింది. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా మ్యాచ్‌లకు వ్యూయర్‌షిప్ భారీగా వచ్చింది. కానీ ఆ టోర్నీతో రో-కో రిటైరవడంతో టీ20 జట్టుకు ఆకర్షణ తగ్గిపోయింది. తర్వాత భారత టీ20 జట్టు సిరీస్‌ల మీద సిరీస్‌లు గెలుస్తోంది. కానీ రో-కో ఉండగా అభిమానుల్లో ఉన్న ఉత్సాహం ఇప్పుడు లేదన్నది వాస్తవం. టీ20 మ్యాచ్‌లు అంటే ఎవరు ఆడినా స్టేడియాలు నిండుతాయి కానీ.. రోహిత్, కోహ్లి ఆడుతుంటే స్టేడియాల్లో ఉండే సందడి వేరు. ఈ ఏడాది వీళ్లిద్దరూ టెస్టులకు కూడా గుడ్‌బై చెప్పారు. వీళ్లిద్దరూ రిటైరయ్యాక భారత టెస్టు జట్టు మ్యాచ్‌లు ఆడుతుంటే స్టేడియాలు జనాల్లేక వెలవెలబోతున్నాయి. టెస్టులపై అంతకంతకూ ఉత్సాహం తగ్గుతున్నప్పటికీ.. రో-కోలను చూడడానికి స్టేడియానికి అభిమానులు వచ్చేవారు. కానీ వారు రిటైరయ్యాక టెస్టులపై విముఖత ఇంకా పెరిగిపోయింది. వెస్టిండీస్‌తో సిరీస్ సందర్భంగా వెయ్యి మంది కూడా స్టేడియంలో లేని పరిస్థితి చూశాం. దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు టికెట్ల ధరలు బాగా తగ్గించి అభిమానులను రప్పించే ప్రయత్నం చేశారు. కానీ అంతకంతకూ పడిపోతున్న టీవీ వ్యూయర్‌షిప్‌ను మాత్రం పెంచలేకపోతున్నారుఆశించిన ఆదాయం వస్తుందనే అంచనాలు లేవువచ్చే ఫిబ్రవరి, మార్చి నెలల్లో భారత్ టీ20 ప్రపంచకప్‌నకు ఆతిథ్యమివ్వబోతోంది. అయినా జియో హాట్‌స్టార్ మీడియా హక్కుల ఒప్పందం నుంచి తప్పుకోవడం వెనక రో-కో ఎఫెక్ట్ ఉందంటున్నారు విశ్లేషకులు. జియో హాట్‌స్టార్ ఓటీటీకి మామూలుగానే నష్టాలు వస్తున్నాయి. ఇటు చూస్తే ఐసీసీ ఈవెంట్ల మీడియా హక్కుల కోసం భారీగా డబ్బులు చెల్లించాలి. కానీ మ్యాచ్‌ల ప్రసారం ద్వారా ఆశించిన ఆదాయం వస్తుందనే అంచనాలు లేవు. రో-కో ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. వాళ్లు ఆడిన మ్యాచ్‌లకు వీక్షణలు ఎక్కువ ఉంటున్నాయి. అందుకు తగ్గట్లే ప్రకటనల ఆదాయమూ ఉంటోంది. సొంత గడ్డపై జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో వీళ్లిద్దరూ ఉంటే ఆ కళే వేరుగా ఉండేది. కానీ రో-కో లేని టోర్నీకి వీక్షణలు, ప్రకటనల ఆదాయం ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చని.. తాము పెడుతున్న భారీ పెట్టుబడికి తగ్గ లాభం రాదనే అంచనాతోనే జియో హాట్‌స్టార్ తప్పుకొందని ట్రేడ్ పండితులు అంటున్నారు. ఈ పరిణామం తర్వాత రో-కో 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలనే డిమాండ్ మరింత ఊపందుకుంటుందనడంలో సందేహం లేదు. ఆలోపే వాళ్లిద్దరూ రిటైరైతే మాత్రం ప్రపంచకప్ కళ తప్పడం ఖాయం. వ్యూయర్‌షిప్ కూడా తగ్గిపోతుంది. అందుకే అభిమానులతో పాటు ప్రసారదారులు, స్పాన్సర్లు కూడా ఈ దిగ్గజాలిద్దరూ ఆ మెగా టోర్నీలో ఆడాలని గట్టిగా డిమాండ్ చేసే అవకాశాలున్నాయి.

### ఆసియా కప్‌పై 234

# పరుగుల తేడాతో భారత్ భారీ విజయం



%దుబాయ్: అండర్-19 ఆసియాకప్‌లో భారత జట్టు అదరగొట్టింది. 234 పరుగుల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా వైభవ్ సూర్యవంశీ (171: 95 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్సర్లు) విశ్వరూపం ప్రదర్శించిన వేళ 6 వికెట్ల నష్టానికి 433 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 199 పరుగులు మాత్రమే చేసింది. ఉద్దీశ్ సురి (78లి) పృథ్వీ మధు (50) మాత్రమే రాణించారు. భారత బౌలర్లలో దీపేశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ తలో వికెట్ తీశారు. సూర్యవంశీ విశ్వరూపం...ఇక తొలి ఇన్నింగ్స్‌లో అరోన్ జార్జి (69బీ 73 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), విహాన్ మల్హోత్ర (69బీ 55 బంతుల్లోబీ 7 ఫోర్లు 1 సిక్స్) అర్ధ శతకాలతో రాణించారు. వేదాంత్ త్రివేది (38బీ 34 బంతుల్లో, 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. మరో ఓపెనర్, కెప్టెన్ ఆయుష్ మాత్రే (4) విఫలమయ్యాడు. చివర్లో కాన్షిక్ చౌహాన్ (28బీ 12 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్స్‌లు), అభిజ్ఞాన్ కుందు (32బీ 17 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా పరుగులు చేశాడు. యూఏఈ బౌలర్లలో ఉద్దీశ్ సురి, యుగ్ శర్మ 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో వికెట్ తీసుకున్నారు.



## 21 ఏళ్ల భారత రికార్డ్ బ్రేక్.. టీమ్‌ఇండియా భారీ స్కోర్.. యూఏఈ లక్ష్యం 434

అండర్-19 ఆసియా కప్ 2025లో భాగంగా దుబాయ్ వేదికగాటీమ్‌ఇండియా, యూఏఈ తలపడ్డాయి. టాస్ గెలిచిన యూఏఈ మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో భారత జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్‌ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్. ఇంతకు ముందు 2004లో భారతజట్టు 425 పరుగులు చేసింది. దీంతో 21 ఏళ్ల రికార్డ్ బ్రేక్ అయింది.ప్రస్తుత మ్యాచ్‌లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. అతడు 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా వైభవ్.. 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. అరోన్ జార్జితో (69బీ 73 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కలిసి అతడు రెండో వికెట్‌కు 146 బంతుల్లో రికార్డు స్థాయిలో 212 పరుగులు జత చేశాడు.అరోన్ పెవిలియన్‌కు చేరిన తర్వాత విహాన్ మల్హోత్ర (69బీ 55 బంతుల్లోబీ 7 ఫోర్లు 1 సిక్స్) క్రీజులోకి వచ్చాడు. అతడితో కలిసి వైభవ్ మూడో వికెట్‌కు 34 బంతుల్లో 45

## గిల్ ఫామ్ కోల్పోవడం టీమ్‌ఇండియాకు మంచి సంకేతం కాదు: ఇర్ఫాన్ పఠాన్

శుభ్‌మన్ గిల్ ఫామ్ కోల్పోవడం భారత జట్టుకు శుభపరిణామం కాదని, టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. అయితే సంజు శాంసన్‌ను తిరిగి జట్టులోకి తీసుకొచ్చినా వెంటనే ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని అతడు అభిప్రాయపడ్డాడు. శాంసన్ కుదురుకోవడానికి కాస్త సమయం పట్టొచ్చని విశ్లేషించాడు'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బంతికి ఔటయ్యాడు. నిజానికి అతడు ఫామ్‌లో ఉండి ఉంటే ఆ బాల్‌ను చాలా తేలిగ్గా ఆడేవాడు. ఇక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విషయానికొస్తే.. తన ఆఫ్‌సైడ్ ఆట మీద దృష్టి కేంద్రీకరించాలి. ఔటైనప్పుడు అసలు పొజిషన్‌లో లేడు' అని ఇర్ఫాన్ అన్నాడు. 'శుభ్‌మన్ గిల్ బ్యాట్ నుంచి పరుగులు రాకపోవడం టీమ్‌ఇండియాకు మంచి సంకేతం కాదు. అది అతడితోపాటు టీమ్ మేనేజ్‌మెంట్ మీద కూడా ఒత్తిడిని పెంచుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే.. ఒకవేళ జట్టులోకి సంజుశాంసన్‌ను తీసుకొచ్చినా వెంటనే ఆశించిన ఫలితం కనిపించకపోవచ్చు' అని పేర్కొన్నాడు.అలాగే సూర్యకుమార్ యాదవ్ విపరీతమైన ఒత్తిడిలో ఉన్నాడని ఇర్ఫాన్ తెలిపాడు. 'కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆటగాడిగా వరుసగా విఫలమవుతున్నాడు. దీంతో అతడు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాడు. టీ20 వరల్డ్ కప్‌లోగా ఫామ్ అందిపుచ్చుకోవాలి. అతడు సరైన బ్యాటింగ్ ఆర్డర్‌లో రావాలి. అలాగే అతడి షాట్ సెలక్షన్ సరిగ్గా ఉండాలి. సూర్య.. నేరుగా వస్తున్న బంతుల్ని కూడా లెగ్‌సైడ్ ఆడే ప్రయత్నంలో ఔట్ అవుతున్నాడు. ఆ విషయం మీద అతడు దృష్టి సారించాలి. ఎప్పుడైతే బ్యాటర్ ఫామ్‌లో ఉండరో.. అప్పుడు అతడు ఆఫ్‌సైడ్, నేరుగా బంతిని ఆడే ప్రయత్నం చేయాలి' అని సూర్యకుమార్ యాదవ్‌కు ఇర్ఫాన్ పఠాన్ కీలక సూచనలు చేశాడు.





# పిచ్ భద్రం.. మజా ఖాయం

ఉప్పల్ స్టేడియం అనగానే క్రికెట్ అభిమానులకు గుర్తొచ్చేది ఐపీఎలే. అత్యధిక స్కోర్లు.. శతకాలు.. భారీ భాగస్వామ్యాలు.. రికార్డులతో ఐపీఎల్‌లో ఉప్పల్ స్టేడియం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. దేశంలోనే అత్యుత్తమ మైదానంగా ఐపీఎల్‌లో ఎన్నోసార్లు అవార్డులు అందుకుంది. బీసీసీఐ వ్యవస్థాపక మెంబర్‌గా.. ప్రముఖ టెస్టు వేదికగా హైదరాబాద్‌కు గొప్ప చరిత్రే ఉంది. అయితే మొదటిసారిగా ఉప్పల్‌లో క్రికెట్‌కు బదులు ఫుట్‌బాల్ అభిమానులతో నిండిపోనుంది. 'ద గోట్ టూర్'లో భాగంగా అర్జెంటీనా సాకర్ దిగ్గజం లియోనెల్ మెస్సి హైదరాబాద్‌కు వస్తుండమే ఇందుకు కారణం. అయితే టెస్టు వేదిక ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తే పిచ్ పరిస్థితేంటి? ఆటగాళ్లు స్పైక్స్ బూట్లు ధరించి పరుగెత్తుతే వికెట్లు పాడవుతాయి కదా? అసలు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించడమేంటి? అన్న ప్రశ్నలు తలెత్తక మానవు. స్టేడియంలోని అయిదు పిచ్‌లకు, మైదానానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అన్ని చర్యలు తీసుకుంటోంది. నిజానికి ఇది '7 ఎ సైడ్' ఫుట్‌బాల్ మ్యాచ్ కావడంతో మైదానం మొత్తం అవసరం లేదని తెలుస్తోంది. స్టేడియంలో కొంత భాగంలో మాత్రమే ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తారు. సౌత్ స్టాండ్ ముందు.. క్రికెటర్లు కూర్చొనే డగౌట్ల దగ్గరి నుంచి 35 మీటర్ల వెడల్పు.. 50 మీటర్ల పొడవుతో ఫుట్‌బాల్ కోర్టును ఏర్పాటు చేయనున్నారు! 35 మీటర్ల వెడల్పునకే పరిమితమవడంతో ఫుట్‌బాల్ కోర్టు.. పిచ్‌లకు 20 అడుగుల దూరం ఉండనుంది. అయిదు పిచ్‌లను భద్రంగా ఉంచేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోనున్నారు. శనివారం పూర్తిగా పిచ్‌లను కప్పి ఉంచుతారు. ఆటగాళ్లు పిచ్‌లపై పరుగెత్తినా ఇబ్బంది ఉండదని సమాచారం. నిర్వాహకులు ప్రకటించిన దాని ప్రకారం ఎగ్జిబిషన్ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగనుంది. పిల్లలు ఈ మ్యాచ్ ఆడతారు కాబట్టి పిచ్‌లపై పెద్దగా ప్రభావం పడకపోచ్చవని హెచ్‌సీఏ భావిస్తోంది. చిన్నారులకు మెస్సి చిట్కాలు అందించే ఫుట్‌బాల్ క్లినిక్‌లో పరుగెత్తే అవసరం ఉండదు. మిగతా కార్యక్రమాలు పిచ్ దగ్గర లేకుండా జాగ్రత్త పడుతున్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఏదేమైనా సిక్సర్లు.. బౌండరీలతో అలరించిన ఉప్పల్ స్టేడియం శనివారం గోల్స్‌తో సందడి చేయనుంది.



## రిసార్ట్ లో ప్రగ్యా హొయలు..
## హాట్ ట్రీట్‌కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!

ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇంస్టాగ్రా మ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ



# 'అవతార్ -3' అంతా చప్పగానే!

అవతార్ -: ది వే ఆఫ్ వాటర్- రిలీజ్ సమయంలో భారతీయ మీడియాలో ఏ రేంజ్ లో ప్రచారం జరిగిందో తెలిసిందే. ప్రత్యే కించి తెలుగు మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది -అవతార్- మొదటి భాగం భారీ విజయం సాధించ డంతోఅవతార్ 2- రిలీజ్ పై నిరంతరం మీడియా ప్రత్యేక కథనాలు వడ్డి వార్చేది. అందుకు తగ్గట్టు దర్శకుడు జేమ్స్ కామెరూన్ ఇండియాన్ మార్కెట్ గురించి మాట్లాడినా? అంశాలు నెట్టింట హైప్ క్రియేట్ చేసేవి. వెరసీ ఇవన్నీ అవతార్ 2 ప్రచార పరంగా ఆకాశంలో కూర్చుబెట్టాయిరెండు నెలల్లో సినిమా రిలీజ్ అవుతుందంటే? అంతకంతకు భారతీయ మీడియాలో హైప్ క్రియేట్ అయింది. కానీ అవతార్ 3- రిలీజ్ విషయలో ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు. రిలీజ్ కు ఇంకా వారం రోజులే సమయం ఉన్నా? ఎలాంటి హైప్ కనిపించడం లేదు. తెలుగు మీడియా కూడా పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. సాధారణంగా ఏ భాష మీడియా పట్టించుకున్నా? పట్టించుకోకపోయినా? టాలీవుడ్ మీడియా మాత్రం ఓ రేంజ్ లో అవతార్ 2 కి హైప్ ఇచ్చింది. హైదరాబాద్ లో ప్రసాద్ ఐమ్యాక్స్ ఫార్మెట్ లో సినిమా రిలీజ్ అవ్వడం కూడా ఇందకు ఎంతో కలిసొచ్చిందిఅవతార్-మొదటి భాగం ఐమ్యాక్స్ లో ఏకంగా ఏడాది పాటు ఆడింది. ప్రపంచ సినిమా చరిత్రలోనే ఇదొక రికార్డు. ఏ భాషలోనూ అవతార్ ఏడాది పాటు ఆడలేదు. ఆ రకంగా అవతార్ అంటే తెలుగు నాట ఓ బ్రాండ్ గా ముద్ర పడింది. ఈ సన్ని వేశం కూడా అవతార్ 2- ప్రచారానికి ఎంతో దోహద పడింది. కానీ -అవతార్ 3- : ఫైర్ అండ్ యాష్ విషయంలో ప్రచారం లేకపోవడంతో బజ్ కూడా కనిపించలేదు. డిసెంబర్ 19న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతుంది. భారతీయ భాషల న్నింటిలో కూడా రిలీజ్ అవుతుంది. కానీ ఎలాంటి ప్రచారం లేకపోవడంతో సన్నివేశం అంతా చప్పగా కనిపిస్తోంది.అవతార్ కు వచ్చినంత హైప్ రెండవ భాగానికి తెలుగు ఆడియన్స్ నుంచి పెద్దగా రాలేదు. ఈ కారణంగానూ అవతార్ 3పై కొంత ప్రభావం చూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 20 త్ సెంచరీ స్టూడియోస్ పంపిణీ చేస్తోంది. మరి దాని అనుబంధం సంస్థలు ఈ వారం రోజులైనా ప్రచార కార్యక్ర మాలు నిర్వహిస్తారా?

# తమన్నాకు కూడా తప్పలేదుగా..




నార్త్ టు సౌత్ స్పెషల్ ఫ్యాన్ బేస్ ను కూడా క్రియేట్ చేసుకున్నారు. సినిమాలు, వెబ్ సిరీసులు, స్పెషల్ సాంగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నారు. %ప్రముఖ హీరోయిన్, మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా గురించి అందరికీ తెలిసిందే. కొన్నేళ్లుగా సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్న అమ్మడు.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకు న్నారు. నార్త్ టు సౌత్ స్పెషల్ ఫ్యాన్ బేస్ ను కూడా క్రియేట్ చేసుకున్నారు. సినిమాలు, వెబ్ సిరీసులు, స్పెషల్ సాంగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నారఅయితే రీసెంట్ గా తమన్నా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అందులో బికినీ వేసుకుని కనిపించింది అమ్మడు! దీంతో అవి క్షణాల్లో ట్రెండింగ్ లోకి వచ్చాయి. కొందరు నెటిజన్లు సూపర్ పిక్స్ అంటూ కామెంట్లు పెట్టగా.. మరికొందరు మాత్రం ఫోటోలు కాస్త అభ్యంతరకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారుఇంకొందరు అసలు తమన్నావే కాదని అనుమానించారు. ఎందుకంటే అవి అమ్మడి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఎక్కడా కనిపించలేదు. మూవీలోని స్టిల్స్ కూడా కాదు. తీరా చూస్తే.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా క్రియేట్ చేసినవని అర్థమైంది. ఇమేజ్ జ నరేషన్ సాఫ్ట్‌వేర్ ను ఉపయోగించిన క్రియేట్ చేశారని క్లారిటీ వచ్చిందిదీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇలా చేయడం కరెక్ట్ కాదని అనేకుంది అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పలువురు హీరోయిన్లు.. ఏఐ టెక్నాలజీకి బలైన విషయం తెలిసిందే. ఇప్పుడు తమన్నాకు కూడా ఆ బాధ తప్పలేదని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారుఇక తమన్నా సినీ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రముఖ సినీ దిగ్గజం వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమాలో తమన్నా.. అలనాటి నటి జయశ్రీ పాత్రలో నటిస్తున్నారు. దాంతోపాటు హారర్ థ్రిల్లర్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ మూవీలో మిల్కీ బ్యూటీ యాక్ట్ చేస్తున్నారుఅదే సమయంలో బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ తో కలిసి తమన్నా రేంజర్ మూవీలో నటిస్తున్నారు. బోలే చూడియాన్ మూవీలో కూడా యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్న డేరింగ్ పార్ట్ నర్స్ వెబ్ సిరీస్ కూడా చేస్తున్నారు. మరి అప్ కమింగ్ ప్రాజెక్టులతో తమన్నా భాటియా ఎలాంటి హిట్స్ అందుకుంటారో.. ఎంతలా మెప్పిస్తారో వేచి చూడాలి.



## లేత సోయగాలతో ఆకట్టుకుంటున్న శ్రీలీలా.. ఫోటోలు వైరల్!

యంగ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీలీల వణికించే చలిలో కూడా తన అందంతో.. లేత సోయగాలతో చెమటలు పట్టిస్తోంది.. శ్రీలీలకు సంబంధించిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు హాట్ కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా శ్రీలీల తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని ఫోటోలకు విభిన్నమైన ఫోజులిచ్చింది. శ్రీలీల హాట్ ఫోజులకు చాలా మంది నెటిజన్లు ఫైర్ ఏమోజీస్ ని షేర్ చేస్తున్నారు. ఆ ఫోటోలలో శ్రీలీల అందం తళుక్కున మెరుస్తోంది. క్యూట్ స్మైల్ తో.. కట్టిపడేసే అందంతో శ్రీలీల తన అభిమానులను మెస్మరైజ్ చేస్తోందితాజా ఫోటోలలో శ్రీలీల అందం చూసిన చాలామంది నెటిజెన్లు వణికే చలిలో కూడా చెమటలు పట్టిస్తున్నావ్.. మరీ ఇంత అందాన్ని తట్టుకోలేకపోతున్నాం.. శీతాకాలంలో కూడా చెమటలు పడుతున్నాయి అంటే అది శ్రీలీల అందం మహిమే అంటూ వైరల్ కామెంట్స్ పెడుతున్నారు.. అలా శ్రీలీల ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో స్టైలిష్ డ్రెస్సులు వేసుకుంటూ ట్రెండీ ఫోజులిస్తూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలుస్తోంది. అలా తాజా ఫొటోలు శ్రీలీల అభిమానులను అలరిస్తున్నాయి. ఈ ఫోటోలకు "నా అట్లాస్ ఈ రాత్రికి డల్లాస్ ని ఎంచుకుంది" అంటూ క్యాప్షన్ కూడా జోడించిందిశ్రీలీల సినిమాల విషయానికి వస్తే.. ఈమె నటించిన సినిమాలు ఎన్ని ఫ్లాప్ అయినా సరే మళ్లీ చేతినిండా ఆఫర్లతో దూసుకుపోతోంది. కేవలం తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ, కన్నడ,మలయాళం ఇలా అవకాశం వచ్చిన ప్రతి ఒక్క భాషలో నటిస్తూ చిన్న వయసులోనే ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అలాంటి శ్రీలీల నటించిన తాజా మూవీ పరాశక్తి.. తమిళ నటుడు శివ కార్తికేయన్ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా తెరకెక్కిన పరాశక్తి మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 14న విడుదల కాబోతుందిఇక రీసెంట్ గానే మాస్ జాతర మూవీ తో మరో ఫ్లాప్ ని తన ఖాతాలో వేసుకున్న శ్రీ లీల పరాశక్తి మూవీతో మళ్లీ మన ముందుకు రాబోతోంది. ఈ హీరోయిన్ నుండి రాబోయే సినిమాల విషయానికి వస్తే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ తో పాటు బాలీవుడ్లో కార్తిక్ ఆర్యన్ తో కలిసి ఓ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ చేస్తోంది. అలా ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు తన డాక్టర్ చదువును కూడా పూర్తి చేస్తోంది.

## మెరిట్ స్టూడెంటువి సినిమాల్లోకి ఎందుకు అన్నారు!-కార్తీ



అలాగే సినిమాలు తెరకెక్కించడానికి రూల్స్ ఏవీ ఉండవని, ఎవరి అభిరుచి నాలెజ్ కి తగ్గట్టు వారు సినిమాలు తీస్తారని, అంతిమంగా అవి ప్రజలను మెప్పించాయా లేదా?నేను సినీరంగంలోకి ప్రవేశించక ముందు అమెరికాలో చదువుకున్నాను. అక్కడ పార్ట్ టైమ్ జాబ్ కూడా చేసాను. అయితే అక్కడ చదువు పూర్తయ్యాక సినిమాల్లోకి వెళతాను అనగానే నా స్నేహితులంతా షాకయ్యారని తెలిపారు హీరో కార్తీ. మంచి మెరిట్ స్టూడెంట్ వి.. ఆ రంగంలోకి ఎందుకు? రంగుల పరిశ్రమకు వెళితే కెరీర్ పాడైపోతుందని హెచ్చరించారని చెప్పారుకార్తీ నటించిన వా వాతియార్ ఈనెల 12న విడుదలకు సిద్ధమవుతోంది. ఇందులో కార్తీ ఒక పోలీసు అధికారిగా, %వీ+=% అభిమానిగా నటించారు. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఇందులో కృతి శెట్టితో పాటు బలమైన సహాయక తారాగణం కూడా నటించారు. ఈ చిత్రాన్ని తెలుగులో అన్నగారు వస్తారు పేరుతో అనువదించి రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాలో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని కార్తీ తాజా ఇంటర్వ్యూలో చెప్పారఅలాగే సినిమాలు తెరకెక్కించడానికి రూల్స్ ఏవీ ఉండవని, ఎవరి అభిరుచి నాలెజ్ కి తగ్గట్టు వారు సినిమాలు తీస్తారని, అంతిమంగా అవి ప్రజలను మెప్పించాయా లేదా? అన్నదే ముఖ్యమని కార్తీ ఈ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. వా వాతియార్ చిత్రంలో కార్తీ విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఇది తన కెరీర్ కి మరో పెద్ద విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాడుమరోవైపు కార్తీ తన తదుపరి ద్విభాషా చిత్రానికి ప్లాన్ చేస్తున్నట్టు కథనాలొస్తున్నాయి. కార్తీ ప్రస్తుతం మార్షల్ చిత్రీకరణలో ఉన్నాడు . సర్దార్ 2 కూడా 2026 వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. మరో ప్రతిభావంతుడైన దర్శకుడు వివేక్ ఆత్రేయతో సినిమాని లాంచ్ చేయాలని కూడా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసిందితాజా సమాచారం మేరకు %-%వా వాతియార్%-% సెన్సార్ ఫార్మాలిటీలను పూర్తి చేసుకుని యుఎ సర్టిఫికేట్ తో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ విషయాన్ని మేకర్స్ తమ సోషల్ మీడియా హ్యాండిల్‌లో ధృవీకరించారు. యుఎ సర్టిఫికెట్ వచ్చిందని చూపించే పోస్టర్‌ను కూడా చిత్రబృందం షేర్ చేసింది. ఈ చిత్రంలో జిప్సీ స్పిరిట్ రీడర్ పాత్రలో కృతి శెట్టి నటన ఆకట్టుకోనుంది. కార్తీతో పాటు, కరుణాకరన్ అతని సబార్డినేట్‌గా కనిపిస్తారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం. జి. రామచంద్రన్‌కి వీరాభిమానిగా కూడా కార్తీ నటిస్తారని తెలిసింఈ చిత్రంలో సత్యరాజ్, రాజ్‌కిరణ్, ఆనంద్ రాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి. ఎం. సుందర్, రమేష్ తిలక్, పి.ఎల్. తేనప్పన్, విద్యా బోర్గియా, నివాస్ ఆదితన్ తదితరులు కూడా నటించారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com